




బుధవారం 6-5-2026 పేజీలు : 6

### భక్తిశ్రద్ధలతో సదాశివపేట వాసుల

# చార్ధామ్ యాత్ర

**కేదారేశ్వరుని దర్శించుకున్న భక్త బృందం**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన భక్తులు చార్ధామ్ యాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు మరియు భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో 14 మంది సభ్యులతో కూడిన బృందం ఏప్రిల్ 26వ తేదీన

మిగతా 3లో...



# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం

- రైతు సంక్షేమమే ధ్యేయంగా పటిష్ట చర్యలు
- నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు పండించాలి
- ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- రైతులు భూసారా పరీక్షలు చేయించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ (ప్రజాజ్యోతి )05 మే : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్ లో ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, అధ్యక్షతన నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్...

6 లో..

తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 05: మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని మమతా మినీ ఫంక్షన్ హాల్లో జ్యువెలరీ షాపుల యజమానులు, పాన్ బ్రోకర్లు, గోల్డ్ వ్యాపారుల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పెరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, మోసాల నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ విక్రాంత్ సింగ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రతి జ్యువెలరీ షాప్, గోల్డ్ వ్యాపారి, పాన్ బ్రోకర్ తప్పనిసరిగా ఆధునిక భద్రతా వ్యవస్థలను అమలు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా హై క్వాలిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర రికార్డింగ్, బ్యాకప్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని...

మిగతా 2లో...

### గోల్డ్ వ్యాపారులకు గైడ్‌లైన్స్..

# భద్రతలో రాజీ పడొద్దు

- -వ్యాపార భద్రతే ప్రధాన లక్ష్యం - తూప్రాన్‌లో పోలీసుల అవగాహన సమావేశం
- -సీసీటీవీ, అలారం లేకుంటే రిస్క్ ఖాయం
- -మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీ నరేందర్ గౌడ్



# గోల్డ్ వ్యాపారులకు గైడ్‌లైన్స్.. భద్రతలో రాజీ పడొద్దు

**-వ్యాపార భద్రతే ప్రధాన లక్ష్యం - తూప్రాన్‌లో పోలీసుల అవగాహన సమావేశం**

**-సీసీటీవీ, అలారం లేకుంటే రిస్క్ ఖాయం**

**-మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీ నరేందర్ గౌడ్**






**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 05:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని మమత మినీ ఫంక్షన్ హాల్లో జ్యువెలరీ షాపుల యజమానులు, పాన్ బ్రోకర్లు, గోల్డ్ వ్యాపారుల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పెరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, మోసాల నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ విక్రాంత్ సింగ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రతి జ్యువెలరీ షాప్, గోల్డ్ వ్యాపారి, పాన్ బ్రోకర్ తప్పనిసరిగా ఆధునిక భద్రతా వ్యవస్థలను అమలు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా హై క్వాలిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర రికార్డింగ్, బ్యాకప్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని, అలారం సిస్టమ్స్, సేఫ్టీ లాకర్స్ వినియోగాన్ని పెంచాలని సూచించారు.దుకాణాల్లోకి వచ్చే ప్రతి కస్టమర్ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, అనుమానాస్పద వ్యక్తులపై కళ్లుపెట్టడం, విలువైన బంగారం, నగలను సురక్షితంగా నిల్వ చేయడం, బ్యాంకు లావాదేవీలలో అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలుఇచ్చారు. అలాగే సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు రంగా కృష్ణ, జాన్ రెడ్డి, వెంకట్ రాజ్ గౌడ్, అలాగే తూప్రాన్ సబ్‌డివిజన్‌కు చెందిన ఎస్ఐలు గంగారాజు, చైతన్య రెడ్డి, రాజు, శివానందం పాల్గొన్నారు. జ్యువెలరీ షాపుల యజమానులు, పాన్ బ్రోకర్లు, గోల్డ్ వ్యాపారులు, బ్యాంకు అధికారులు పెద్ద ఎత్తున హాజరై భద్రతా అంశాలపై అవగాహన పొందారు.




# గౌడన్నలా ఆడబిడ్డకు ఘనంగా బోనాలు

**శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు**



**అల్లాదుర్గం మే 05 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం మండలం చిల్వేర్ గ్రామంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి గౌడన్నలు ఘనంగా బోనాలు సమర్పించారు.శివ సత్తుల సిగాలతో ,పోతురాజుల విన్యాసాలతో ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వే పెట్టి బోనంజ్యోతి వెలిగించి జాతర కన్నులపండుగానిర్వహిస్తారు.వేటపోతుమెడలోవేపమండలుకట్టిఎ్యాధి నిరోధకశక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు.బోనం అంటే భోజనం అని అర్థం. ఆ భోజనాన్ని అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున్న సంప్రదాయం.ముందుగా ఆ బోనాన్ని ఒక మట్టి కుండలో వండుతారు ఆలావండిన కుండకి సున్నము, పసుపు, కుంకుమ, వేపాకులు కూడా పెడ్తారు అలాగే ఆ కుండా పై ఒక దీపాన్ని ఉంచుతారు.ఇలా వండిన బోనం ఎంత పవిత్ర మైందంటే అంతే శుభ్రమైనది కూడా. అలా వండిన బోనానికి సున్నం, పసుపు, వేపాకులు పెట్టడం వలన ఎటువంటి చెడు క్రిమి కీటకాలు రావు.ఇందులో వాడిన సున్నం, పసుపు, వేపాకులు ఇవ్వన్ని యాంటీ సెప్టిక్, యాంటీ బైయోటిక్ కి సంబంధించినవే కాబట్టి ఇందులోకి ఎటువంటి క్రిమి కీటకాలకు బోనం లోపలికి వెళ్ళే అవకాశం లేదు.అందువలన ఈ బోనానికి ఇంతపవిత్రత, శుభ్రత ఉంటుంది. అందుకే మనం బోనం పై దీపం ఎందుకు పెడతారంటే మనం బోనం ఎత్తుకొని వెళ్ళే దారి కనుక చీకటిగా ఉంటే అప్పుడు మనకు ఆ దీపమే మనకు త్రోవ చూపిస్తుంది అంటే దారిలో వెలుగులు అన్నామాట ఇది బోణం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో గౌడ సంఘము నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సబ్సిడీలను అందిపుచ్చుకొని సాగులో రాణించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు.. సబ్సిడీలను రైతులు అందిపుచ్చుకొని సాగులో ఆర్థికంగా రాణించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం నర్సాపూర్‌లోని యాదవ సంఘం భవనంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'రైతు వారోత్సవాల' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు.. సంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారానే రైతులు అధిక లాభాలు గడించగలరన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం 80 నుంచి 100 శాతం వరకు భారీ సబ్సిడీలు ఇస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు వదులుకోవద్దని సూచించారు. అనంతరం శాస్త్రవేత్తలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆధునిక సాగు మెళకువలు వివరించగా, పలువురు ఆదర్శ రైతులు తమ విజయగాథలను పంచుకున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి, వ్యవసాయ అధికారులతోపాటు నర్సాపూర్, కౌడిపల్లి, శివంపేట్, కుల్చారం మండలాల నుండి సుమారు 350 మంది రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో సూక్ష్మ నీటి సాగు నమూనాలు, ఆయిల్ పామ్ నారు మొక్కలు, పథకాల కరపత్రాలను రైతులు ఆసక్తిగా తిలకించారు.

# వ్యాపారులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** పట్టణంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, చిరు వ్యాపారులు తప్పనిసరిగా 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' చేసుకోవాలని పురకమిషనర్ సాయికుమార్ సూచించారు. మంగళవారం 1వ వార్డు హనుమంతపూర్, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.. మెప్మా ద్వారా రుణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న ప్రతి ఒక్కరినీ ఈ డ్రైవ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలని రిసోర్స్ పర్సన్లను ఆదేశించారు. మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. సంబంధిత అధికారులు, రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# 6న నారాయణఖేడ్‌కు మంత్రి దామోదర్ రాజ నర్సింహా రాక



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 6:** పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా బుధవారం నారాయణఖేడ్‌కు రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆయన ప్రకటనలో పేర్కొంటూ... ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నారాయణఖేడ్ పట్టణంలోని బాల సదనం భవనం ప్రారంభోత్సవం మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కూటీల పంపిణీ కార్యక్రమాలకు మంత్రి దామోదర్ రాజనర్సింహాతో పాటు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.కావున నియోజకవర్గంలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సదాశివపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని టీజీ ఐఐసి (టీజీ ఐఐసి) చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం సదాశివపేట మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పెద్దాపూర్ రైతు వేదికలో నందికంది పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. పాల్గొన్న ముఖ్య నాయకులు మరియు అధికారులు:ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:గడీల రాంరెడ్డి -- సిడిసి చైర్మన్ ఎలకొండ ప్రభు -- ఆత్మ కమిటీ చైర్మన్ అలివేల నరసింహారెడ్డి -- మార్కెట్ కమిటీ చైర్మన్ కంది కృష్ణ -- మార్కెట్ వైస్ చైర్మన్ చాట్ల సిద్దన్న -- సదాశివపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ -- మున్సిపల్ చైర్పర్సన్ రేణుక చిరు -- మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఒగ్గ శ్రీనివాస్ -- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ?మనోహర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి -- సొసైటీ చైర్మన్లు సర్పంచులు మనీషా బాలరాజ్ గౌడ్, మల్లేశం, మోహన్ గౌడ్, శివానంద్ గౌడ్, సత్యనారాయణ, బింబాదర్, మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.స్థానిక తహశీల్దార్, ఏవో , మార్కెట్ సెక్రెటరీ తదితర శాఖల అధికారులు హాజరై కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అందోల్-జోగిపేట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

**అందోలు, మే05, (ప్రజాజ్యోతి):**
అందోల్-జోగిపేట మున్సిపాలిటీకి చెందిన కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నిక కాబడిన కో-ఆప్షన్ సభ్యుల చేత మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకోబడిన పిట్ల భాగ్యలక్ష్మి, మ్యాతరి ప్రవీణ్, ముంతాజ్, జిషాన్ లకు ఎన్నికకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అంతకు ముందు రోజు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం మంత్రిని కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక గురించి నిర్ణయం తీసుకోవాలని కోరగా.. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సభ్యుల ఎన్నికకు సంబంధించిన పేర్లను సీల్ కవర్లో పంపుతానని తెలిపిన విషయం విధితమే. కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్, ఆకుల సత్యనారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.




# నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం

**-నేల సారం పెంచేందుకు పంట మార్పిడి చేయాలి -మార్కెట్ లో దొరికే కూరగాయల్లో పురుగుమందుల అవశేషాలు**

**-కుటుంబానికి సరిపడే కూరగాయలు రైతులు సొంతంగా పండించుకోవాలి-ఉద్యాన శాస్త్రవేత్త డా. చైతన్య**



**అందోలు, మే05, (ప్రజాజ్యోతి):**
నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని నేలను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పంట మార్పిడి విధానం చేపట్టాలని ఉద్యానవన శాస్త్రవేత్త చైతన్య పేర్కొన్నారు. వట్పల్లి మండలం మేడికుంద గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్. చైతన్య, ఏఈఓ కళ్యాణ్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు పాల్గొని రైతులకు పలు సూచనలు చేసారు.
ఉద్యాన శాస్త్రవేత్త డా. చైతన్య మాట్లాడుతూ.. పంటల్లో యూరియా, ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించడం ద్వారా సాగుఖర్చులు తగ్గించి, నేల ఆరోగ్యం కాపాడాలని, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని, నేల సారం పెంచడం కోసం పంట మార్పిడిని అనుసరించాలని, అన్ని సీజన్లలో ఒకే పంట వేయడం మానుకోవాలని సూచించారు. నీటి వసతి ఉన్నచోట ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పంట సాగు కొరకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. మోతాదు మించి పురుగు మందుల వాడకం వల్ల మార్కెట్ లో దొరికే కూరగాయల్లో విపరీతమైన పురుగుమందుల అవశేషాలు ఉంటున్నాయని, రైతులకు ఉన్న భూమి లో కొంత భూమిలో పురుగు మందులు వాడకుండా కుటుంబానికి అవసరమయ్యే కూరగాయలు పండించుకోవాలని, అవకాశం ఉన్నచోట పెరటి తోటల్లో కూరగాయలు పెంచాలని సూచించారు. రైతులు నాణ్యమైన విత్తనాల లభ్యత గురించి ప్రశ్నలు అడగగా.. వారు స్పందిస్తూ ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు ఈ నెలాఖరున విత్తనమేళా కార్యక్రమం నిర్వహించబడుతుందని, అక్కడ అన్ని పంటలలో అధిక దిగుబడినిచ్చే వివిధ రకాలు అందుబాటులో ఉంటాయని తెలుపారు.రాయికోడు డివిజన్ ఆత్మ చైర్మన్ కచూర్ రావు గారు మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు అందించే శాస్త్ర పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని, వారి సలహాలు సూచనలు పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించి తోటి రైతులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఏఈఓ కల్యాణ్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అధిక వర్షాలకారణంగాపంటపొలాలు జలమయమవ్వడం(నీరుపట్టడం) వాటర్ లాగింగ్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య నుండి రైతులు పంటలను కాపాడుకునేందు పొలం చుట్టూ కాలువలు తీసుకోవాలని, తద్వారా పొలంలో నిలిచే నీరు కాలువల ద్వారా బయటికి పోతుందని పంట నీరుపట్టకుండా ఉంటుందని కల్యాణ్ సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగయ్య, మాజీ ఎంపీటీసీ శంకరప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్, అభ్యుదయ రైతులు వీరప్ప, బక్కప్ప, యువ రైతులు శ్రీశైలం, దశరథ్, మహిళా రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సదాశివపేట వాసుల చార్ధామ్ యాత్ర

**కేదారేశ్వరుని దర్శించుకున్న భక్త బృందం**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన భక్తులు చార్ధామ్ యాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు మరియు భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో 14 మంది సభ్యులతో కూడిన బృందం ఏప్రిల్ 26వ తేదీన ఈ పుణ్యక్షేత్రాల దర్శనానికి బయలుదేరింది. యాత్రలో భాగంగా మే 3వ తేదీ సాయంత్రం మంచుకొండల్లో వెలిసిన ఆ దేవదేవుడైన కేదారేశ్వరుని భక్తులు దర్శించుకున్నారు. అత్యంత ప్రతికూల వాతావరణంలోనూ కేదారనాథుని దర్శనం కలగడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ.. చార్ధామ్ యాత్రపై సోషల్ మీడియాలో లేదా బయట వస్తున్న ఆపోహలను ఎవరూ నమ్మవద్దని కోరారు. యాత్ర అత్యంత ప్రశాంతంగా సాగుతోందని, ఉత్తరాఖండ్ ప్రభుత్వం యాత్రికుల కోసం అన్ని రకాల వసతులు మరియు భద్రతా ఏర్పాట్లు చేసిందని కొనియాడారు.చార్ధామ్ యాత్ర అనేది ఓపికతో కూడుకున్న ప్రయాణమని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యమునోత్రి, గంగోత్రి, కేదారేశ్వర మరియు బద్రీనాథ్ క్షేత్రాలను దర్శించుకోవచ్చని వారు తెలిపారు. మన ప్రాంతంలోని శివభక్తులంతా ధైర్యంగా ఈ యాత్రకు రావాలని, ఏర్పాట్లు చాలా బాగున్నాయని వారు పేర్కొన్నారు.

## పటాన్చెరులో సంక్షేమ సందడి

**:226 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సాయం**

**రామచంద్రపురం(మే 5 ప్రజాజ్యోతి):**
పటాన్చెరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల పంపిణీ సందడిగా సాగింది. నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం భారీ ఎత్తున చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన 226 మంది లబ్ధిదారులకు ఆయన రూ. 2.26 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు.సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలతో పటాన్చెరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

- ఫార్మా, ఐటీ హబ్ గా హైదరాబాద్ కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు
- హైదరాబాద్ లో మెడికల్ టూరిజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
- ఫిల్మ్ ఫెస్టివల్స్ కి హైదరాబాద్ వేదిక కావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం
- హైదరాబాద్ లో దేశంలోనే అతి పెద్ద ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహణపై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** హైదరాబాద్ నగరంలో చిత్రపురి ఫిల్మ్ ఫెస్టివల్ వరల్డ్ 1 ఫార్మాట్ ఉ ఇండియాస్ బిగ్గెస్ట్ ఫెస్టివల్ నిర్వహణ పై రూపొందించిన వాల్ పోస్టర్ ను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని తన నివాసంలో ఆవిష్కరించారు. హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఫార్మా, ఐటీ హబ్ గా హైదరాబాద్ కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారన్నారు. హైదరాబాద్ లో మెడికల్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరానికి మిడిల్ ఈస్ట్, యూరోపియన్ దేశాలు, ఆఫ్రికా లాంటి దేశాల నుంచి పెద్ద ఎత్తున వైద్య సేవల కోసం వస్తున్నారన్నారు. ఫిల్మ్ ఫెస్టివల్స్ కి హైదరాబాద్ వేదిక కావడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నామన్నారు. దేశం లోని సినిమా, ఆ, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలలో ప్రభావితం చేసే ముఖ్యమైన వ్యక్తులందరూ హైదరాబాద్ లో జరిగే ఫిల్మ్ ఫెస్టివల్ లో పాల్గొనే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో 43 దేశాల నుండి ప్రతినిధులు హాజరు అవుతున్నారని, దేశంలో 8 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు , ఫిల్మ్ మేకర్స్ పాల్గొంటారని నిర్వాహకులు మంత్రికి వివరించారు. దేశం లో సినిమా, ఈ, ఇన్స్టాగ్రామ్ , యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు అందరు ఒక్క వేదిక పైకి రావడం ఇదే మొదటిసారని తెలిపారు.

# అందోల్-జోగిపేట మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి

-ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి



**అందోలు, మే05, (ప్రజాజ్యోతి):** మంత్రి దామోదర్ రాజనరసింహ ప్రత్యేక కృషి ఫలితంగా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ప్రాంతానికి 15 కోట్ల భారీ నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉందని, అందోలు జోగిపేట మున్సిపాలిటీ ప్రజల తరపున మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరైన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి సోషల్ మీడియా వేదికగా మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను తెలుసుకుని, మౌలిక వసతుల మెరుగుదలకు మంత్రి నిరంతరం కృషి చేస్తూ అందోల్--జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పట్టణంలో పారిశుధ్యం, రహదారులు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి వసతుల కోసం సమగ్ర ప్రణాళికతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి మంత్రి ఈ నిధులను సాధించారన్నారు. వారి కృషి పట్ల పట్టణ ప్రజలు, పాలకవర్గం సంతోషంగా ఉన్నారని, అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కు అందోల్-జోగిపేట మున్సిపాలిటీ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 15 కోట్లతో ఈ క్రింది అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. 3కోట్లతో బహదూర్ ఖాన్ మల్టీపర్పస్ హాల్ నిర్మాణం. 1.5కోట్లతో మహిళా శక్తి భవన నిర్మాణం. మదీనా కమ్యూనిటీ హాల్ అభివృద్ధి మరమ్మత్తులు. ?బాబా నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి మరమ్మత్తులు. వివేకానంద పార్క్ సుందరీకరణ కొరకు 2 కోట్లు. అందోల్ చెరువు కాలుష్య నివారణకు గౌని నుండి ఫైర్ స్టేషన్ వరకు యుజిడి పైప్లైన్ నిర్మాణం కోసం 2 కోట్లు, 2బిఎచ్ కె కుమ్మరి గూడెం నుండి సాయిబన్నేట్ రోడ్ వరకు యుజిడి పైప్లైన్ కొరకు 1.5 కోట్లు. స్వాగత తోరణాలు ఏర్పాటు కోసం 2 కోట్లు. పోసానిపేట్ పిడబ్ల్యూడి రోడ్ నుండి ఆర్ఆర్ డిస్టిలేషన్ కంపెనీ వరకు సీసీ రోడ్ నిర్మాణం కోసం 2 కోట్లు మొత్తం 15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

# శ్రీరాముడి పల్లకి సేవతో వెల్దుర్తిలో భక్తి పరవశం

-హనుమాన్ మాలదారుల అంకితభావంతో వెలిసిన ఆధ్యాత్మిక మహోత్సవం



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 05:** వెల్దుర్తి పట్టణంలో భక్తి శ్రద్ధల మధ్య హనుమాన్ మాలదారుల ఆధ్వర్యంలో శ్రీరాముని పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. శ్రీరాముని పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి, భజనలు, జై శ్రీరామ్ నినాదాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పల్లకి సేవలో పాల్గొంటూ భక్తి పరవశంలో మునిగిపోయారు.హనుమాన్ మాలదారులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. మహిళలు, యువత సమానంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ పల్లకి ఊరేగింపు ప్రధాన వీధుల గుండా సాగుతూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది.మార్గమధ్యంలో భక్తులు హారతులు ఇచ్చి, పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం వల్ల పట్టణంలో ఐక్యత, భక్తి భావం మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుంతపల్లిలో రేణుక ఎల్లమ్మ ఆలయా మొదటి వార్షికోత్సవం

-గ్రామ దేవతల కటాక్షలతో ప్రజలకు మోక్షం

-హాజరైన టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలజగ్గారెడ్డి




**కొండాపూర్ ప్రజా జ్యోతి :** గ్రామదేవతల కరుణాకటా క్షాలతోని ప్రజలకు మోక్షం కలుగుతుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం గుంతపల్లిలోని రేణుక ఎల్లమ్మ ఆలయా మొదటి వార్షికోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా అమ్మవారి ఆశీస్సులు అందుతాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని. హిందూ సంస్కృతిక సంప్రదాయాలకు మెట్టినిల్లుగా ప్రపంచంలోనే భారతదేశ పౌరులు నిలుచారన్నారు దైవభక్తితో కొలిచిన ప్రతి ఒక్క భక్తునికి అమ్మవారు మోక్షం కలుగుతుందన్నారు. మహోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు మధ్య జరుపుకోవడం గ్రామానికి శుభ పరిణామం అన్నారు.ఆత్మ కమిటీ ప్రభు, ఆలయ నిర్మాణ దాత రామచంద్ర గౌడ్,మాజీ సర్పంచ్ హన్మంత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మిలర్ల వద్దకు వెళ్లి మోసపోవద్దు

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యాన్ని విక్రయించి రైతులు మద్దతు ధరను పొందాలని టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని కొండాపూర్, తొగర్ పల్లి, తేర్పోల్, గొల్లపల్లి, మల్కాపూర్ గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గ్రేడ్ ఎ రకం దాన్యాన్ని క్వింటాల్కు 2389 రుపాయలు సాధారణ రకం 2369 రుపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.రైతులకు 500లబోనస్సు చెల్లిస్తున్నామన్నారు. రైతులు పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాల పదోతరగతి విద్యార్థులు రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధించడంతో వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, సిడిసి చైర్మెన్ గడీల రాంరెడ్డి, సొసైట చైర్మెన్ శ్రీకాంత్రెడ్డి, మాజీ చైర్మెన్ నరసింహారావు దేశ్పాండే, సర్పంచ్లు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, నాయకులు జోగన్న ప్రవీణ్ కుమార్, ఆశోక్, విష్ణువర్ధన్రెడ్డి నరహరి, జైపాల్ తదితరులున్నారు.

## బాలసదన్ సేవలు భేష్

**బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి) 05 మే :**
మెదక్ పర్యటనలో భాగంగా బాల సదన్ కేంద్రాన్ని చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సభ్యులు కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, ఆపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యులు సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో బాలసదన్ ఉత్తమ సేవ అందిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణంలో, ఉన్నతమైన విద్యా విధానాన్ని అందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సిడిపిఓ స్వరూప సంబంధిత సంక్షేమ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## రేగోడులో ఘనంగా హిందూ సమ్మేళనం

**ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహణ**




**ప్రజా జ్యోతి రేగోడు ( మే 5):**
ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన రేగోడు లో ఆత్మీయ హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ దేశ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ధర్మాన్ని కాపాడుతే ధర్మమే మనల్ని కాపాడుతుంది అని స్వామీజీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భక్తులు, సనాతన హిందూ బంధువులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

**మెదక్ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు**

**చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**మెదక్ (ప్రజాజ్యోతి) 05 మే :** రామాయంపేట మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాయంపేట మండలంలో మొత్తం 96 చెక్కలకు గాను 96,11,136 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరమని పేద కుటుంబాలపై పెళ్లి భారాన్ని తగ్గించడం కోసమే కళ్యాణ లక్ష్మి పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

# 418 సర్వేనెంబర్‌లో మందిరాల దారి తొలగింపు

**- పల్లె ప్రకృతి వనం చెట్లు నరికివేత**

**-న్యాయం చేయాలని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగే మల్లేశం యాదవ్ కు పిర్యాదు**



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
మండలం తొగరపల్లి పంచాయతీ పరిధిలోని 418 సర్వేనెంబర్‌లో వివిధ కుల సంఘాలకు కేటాయించిన మందిర స్థలాలకు వెళ్లే రోడ్డు మార్గాన్ని ప్రైవేట్ కంపెనీ తొలగించడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో బీరప్ప దేవాలయం, క్రైస్తవ సంఘం చర్చి/ఫంక్షన్ హాల్, ముస్లిం సోదరుల మజీద్/దర్గా నిర్మాణాల కోసం 2001లో అప్పటి పంచాయతీ పాలకవర్గం ఒక్కొక్క మందిరానికి ఒక్కో ఎకరం స్థలం చొప్పున కేటాయించినట్లు కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఇటీవల టీజీఐఐసీ ద్వారా అదే సర్వేనెంబర్‌లో ఒక ప్రైవేట్ సంస్థకు ఫ్యాక్టరీ కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడంతో మందిరాలకు వెళ్లే దారి తొలగించారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పట్లో 418 సర్వేనెంబర్‌లో పార్కు నిర్మించగా, ప్రస్తుతం ఆ పార్కును తొలగించి స్థలాన్ని నేలమట్టం చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. అప్పట్లో పంచాయతీ పాలకవర్గం ఖర్చు చేసిన నిధులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం, మరోచోట పార్కు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుగ్రామ సమస్యపై ప్రైవేట్ కంపెనీ యాజమాన్యాన్ని ప్రశ్నించిన సందర్భంలో కంపెనీ హెచ్ఆర్ విభాగానికి చెందిన వ్యక్తులు శ్రీధర్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలతో కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై పోలీసులు విచారణ జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని తెలియజేశారని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ సమస్య పరిష్కారానికి సంపూర్ణ మద్దతుఈ సమస్యను మాజీ ఎమ్మెల్సీ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగే మల్లేశం యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో తాను స్వయంగా గ్రామానికి వచ్చి ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మందిర స్థలాలకు రోడ్డు ఏర్పాటు, పార్కు పునర్నిర్మాణం అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని మల్లేశం యాదవ్ భరోసా ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

# అంగన్వాడి సిబ్బంది పాత్ర వెలకట్టలేనిది

**-స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ**

**-అన్ని వసతులు అందించే ఆశ్రమాలు అంగన్వాడీలు అంటూ ప్రశంస**






**అందోలు, మే05, (ప్రజాజ్యోతి):**
పిల్లల ఆలనా పాలనా చూస్తూ విద్యాబుద్ధులు నేర్పే అంగన్వాడీ సిబ్బంది పాత్ర సమాజంలో వెలకట్టలేనిదని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట శ్రీరామ గార్డెన్స్ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, దివ్యాంగులకు స్కూటీ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో పట్టణాల్లో అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎమ్ లు ఈ నలుగురు కలిసి గ్రామంలో ఓ వ్యవస్థని నడిపిస్తున్నారని అన్నారు. ప్రీస్కూలు నిర్వహణ, పోషక ఆహారం అందజేయడం అంగన్వాడీలో జరిగితే.. గర్భిణీలు, బాలింతల బాగోగులు, మందుల పంపిణీ ఆరోగ్య కేంద్రాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. వీరి సేవలు సమాజంలో వెలకట్ట లేనివని అన్నారు ఈ సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా అందోలు ప్రాంతంలో 286 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా 10 మంది దివ్యాంగులకు స్కూటీ లను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేశారు.



## బస్సు.. మలుపు తిరగడం కష్టమే

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :**
స్థానిక ప్రయాణ ప్రాంగణం నుంచి బయటకు వచ్చే దారిలో, మసీదు మూల మలుపు వద్ద వాహనాల అస్తవ్యస్త పార్కింగ్‌తో ఆర్టీసీ బస్సులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మంగళవారం రాత్రి మెదక్ వెళ్లాల్సిన ఎక్స్‌ప్రెస్ బస్సు ఈ మలుపు వద్ద, నిలిచిపోయిన వాహనాల కారణంగా ఇరుక్కుపోయింది. సుమారు ఐదు నిమిషాల పాటు ట్రాఫిక్ స్తంభించగా.. స్థానికులు స్పందించి అడ్డుగా ఉన్న వాహనాలను తొలగించడంతో బస్సు



# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే
# దిశగా రాష్ట్ర ప్రభుత్వం

- రైతు సంక్షేమమే ధ్యేయంగా పటిష్ట చర్యలు
- నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు పండించాలి
- ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు - మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- రైతులు భూసారా పరీక్షలు చేయించుకోవాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్








**మెదక్ (ప్రజాజ్యోతి )05 మే :**
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్ లో ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, అధ్యక్షతన నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , వివిధ ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని అన్ని రకాల సబ్సిడీలు ఆర్థిక, ఆధునిక సాంకేతిక రంగంలో నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచే దిశగా రైతులకు మేలు చేసే విధంగాఅన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు. రైతులు ప్రయత్నం చేయక పోతే భవిష్యత్తు లో భూమి మొత్తం నిస్థార మవుతుందని,తక్కువ పెట్టుబడి తో ఎక్కువ పంటలు పండించేలా రైతులు ముందుకెళ్లాలని, ఆర్గానిక్ పంటల సాగు పై రైతులు ద్రుష్టి పెట్టాలన్నారు. భూములను రక్షించి ప్రకృతి వ్యవసాయం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవా లన్నారు ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పై అవగాహనా కలిపించు కోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమా లను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, ఒకే పంట కాకుండా పంటల మార్పిడి చేయాలన్నారు. ఒకే పంటతో జరిగిన నష్టాన్ని అధికారులు రైతులకు వివరించాలన్నారు. పండ్లు కూరగాయలు పూలు లతో ఆయిల్ పామ్ పంటలను కూడా పండించడం ద్వారా అధిక లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటలో ఇతర పంటలను కూడా పండించవచ్చని, కోతుల బెడద నుండి పంటలను కాపాడడానికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ రైతుల బాగు కోరి ఆయిల్ ఫామ్ పంటను రాష్ట్ర ప్రభుత్వం పరిచయం చేసిందన్నారు ఈ పరిచయం దినదినాభివృద్ధి చెందుతూ. మన జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు అన్నారు.రైతులు ప్రస్తుతం ఉన్న పంటలే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపుతూ అభివృద్ధి దిశగా ముందుకు పోవాల న్నారు. అంతర్ పంటలు వేస్తూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు బేశరతుగా ఉంటాయని ఈ సందర్భంగా వెల్లడించారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ప్రత్యామ్నాయ ఇతర పంటలపై రైతులు మొగ్గు చూపుతూ సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జించాలని తెలిపారు.అంతకుముందు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.







## సంకష్టహర చవితి సందర్భంగా
## ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకరణ

- ప్రభు రాజు పంతులు పునరాగమనం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 05:**
సంకష్టహర చవితి మంగళవారం కలిసి రావడంతో అంగారక చతుర్థి ని శ్రీ చాకరి మెట్ల అంజనేయ స్వామి దేవస్థానంలో విశేషంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారు సంకష్ట గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ప్రత్యేకంగా ఆలయంలో సేవలు అందించే ప్రభు రాజు పంతులు గత ఆరు నెలలుగా అనారోగ్య కారణాల వల్ల గుడికి రాలేకపోయారు.ఈ సమయంలో ఆలయంలో అలంకరణలు అంతగా జరగలేదు.అయితే,ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడడంతో మళ్లీ ఆలయానికి వచ్చి స్వామివారికి అద్భుతమైన అలంకరణ నిర్వహించారు.వారి రాకతో ఆలయంలో మళ్లీ పూజా కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.స్వామివారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా భక్తులు ప్రభు రాజు పంతులు కి ఆరోగ్యం కుదుటపడినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ,స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.మంగళవారం జరిగిన ప్రత్యేక అలంకరణను ఫోటోలో చూడవచ్చు,ఇది భక్తులలో భక్తి భావాన్ని మరింత పెంచింది.

## పిల్లుట్లలో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 5:**
శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శివ్వంపేట మండల్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు,పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ప్రారంభించి గర్భిణీల ఆరోగ్యం కోసం పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,గోమారం మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,కమలా పులిసింగ్ పాల్గొన్నారు.అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, లచ్చిరెడ్డి గూడెం శ్రీనివాస్ రెడ్డి,కిషన్ నాయక్,తాళ్లపల్లీ తండా గేమేసింగ్,అల్లీపూర్ కుమార్, మండల సీనియర్ నాయకులు నరసింహారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఇదే కార్యక్రమంలో గొల్ల స్వామి,పెద్దపుల్లీ ఆంజనేయులు,బొమ్మిడాల శంకర్,వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి ,పిల్లి మధు,పెద్దపులిసతీష్,దినేష్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.అంతేకాకుండా వివిధగ్రామాలఅంగన్వాడీటీచర్లు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గర్భిణీలకు పోషకాహారం అందించడం ద్వారా తల్లి–బిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుందని నాయకులు తెలిపారు.